క్లుప్తంగా

11న ఐక్య రైతు సంఘం మహాసభ



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

ఖమ్మం మామిళ్లగూడెం: ఈ నెల 11న ఖమ్మంలోని రామనరసయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించే అఖిలభారత ఐక్య రైతుసంఘం ప్రథమ మహాసభను జయప్రదం చేయాలని సంఘం జిల్లా అధ్యక్షుడు మలీదు నాగేశ్వరరావు కోరారు. ఈ మేరకు శనివారం ఖమ్మం రామనరసయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన జిల్లా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... నేడు వ్యవసాయం కాంట్రాక్టీకరణ, కార్పొరేటీకరణ చేయడానికి మోదీ ప్రభుత్వం రైతాంగ వ్యతిరేక చట్టాలను తీసుకొస్తుందన్నారు. రైతుల వ్యవసాయాన్ని గిట్టుబాటు చేయాలంటే స్వామినాథన్ సిఫార్సులు అమలు చేయాలన్నారు. అనంతరం జిల్లా మహాసభల కరపత్రాల్ని ఆవిష్కరించారు. అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఆవుల వెంకటేశ్వర్లు, నాయకులు కోలేటి నాగేశ్వరరావు, కేలోతు లక్ష్మణ్, పాశం అప్పారావు, కుర్ర వెంకన్న, వడ్డే వెంకటేశ్వర్లు, జరుపులదేవుల పాల్గొన్నారు.

ఖబరస్తాన్ ఆక్రమించారని ఆందోళన



ఆందోళన వ్యక్తం చేస్తున్న ముస్లింలు

కూసుమంచి: మండలంలోని చౌటపల్లిలో ముస్లింలకు చెందిన ఖబరస్తాన్‌ను సమీప రైతు ఆక్రమించాడంటూ శనివారం గ్రామ ముస్లింలు ఆందోళనకు దిగారు. బక్రీద్ సందర్భంగా కుటుంబ పెద్దలకు నివాళులర్పించేందుకు పలువురు ముస్లింలు ఖబరస్తాన్‌కు వెళ్లగా అక్కడ సమాధులను జేసీబీతో ధ్వంసం చేసినట్లుగా గుర్తించారు. ఈమేరకు భూమి ఆక్రమణకు గురైందని తెలుసుకున్న వారు ఆందోళన చేపట్టారు. సమాధులను ధ్వంసం చేసి భూఆక్రమణకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని మస్తాన్, మహమూద్, మీరాపాషా, ఖాజా, జాన్‌పాషా, అబ్దుల్ ఘనీ, అల్తాఫ్, జాఫర్ తదితరులు డిమాండ్ చేశారు.

ఇళ్ల నిర్మాణాలు వేగంగా పూర్తి చేసుకోవాలి

నేలకొండపల్లి: ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు శరవేగంగా పూర్తి చేసుకోవాలని నేలకొండపల్లి మేజర్ పంచాయతీ మాజీ సర్పంచ్‌లు వంగవీటి నాగేశ్వరరావు, మామిడి వెంకన్న అన్నారు. మండలం కేంద్రంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలకు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు... కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాతనే పేదోడి సొంతింటి కల నెరవేరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు సుభాన్, దేవాలయం చైర్మన్ కనమర్లపూడి రమేష్, జెగ్రిపోతుల సత్యనారాయణ, లక్కం ఏడుకొండలు, జెగ్రిపోతుల అంజిని, కుక్కల హనుమంతరావు, కడియాల నరేష్, జాన్‌రెడ్డి, అనంతు సత్యనారాయణ, మల్లయ్య, నాగరాజు, కోటేశ్వరరావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	భైరవం
వినోద	థగ్‌లైఫ్, హౌస్‌ఫుల్ 5
సాయిరాం	శ్రీశ్రీశ్రీ రాజావారు
ఆదిత్య	కరాటే కిడ్స్: లెజెండ్స్, గ్యాంబ్లర్స్
శ్రీనివాస	థగ్‌లైఫ్

- ఖమ్మంగాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	22	బచ్చలికూర	4
వంకాయ	26		20
బెండకాయ	26	పాలకూర	4
పచ్చిమిర్చి	36		20
కాకర	56	చుక్కకూర	3
బీర	48		20
దొండ	24	తోటకూర	4
పొట్లకాయ	40		20
చిక్కుడు	86	గోంగూర	4
గోరుచిక్కుడు	50		20
క్యాబేజీ	20	మెంతికూర	3
క్యాలీఫ్లవర్	35		20
ఆలుగడ్డ	26	కొత్తిమీర	1
చామగడ్డ	38		30
క్యారెట్	46	పుదీన	1
క్యాప్సికం	68		20
బీట్‌రూట్	30	-ఖమ్మం వ్యవసాయం	

మూడు నెలలు.. ఆరు ముద్రలు..

రేషన్‌షాపుల్లో లబ్ధిదారుల ఇక్కట్లు

- వేలిముద్ర నమోదు, బియ్యం ఇచ్చేందుకు ఒక్కొక్కరికి అరగంట
- అటు డీలర్లు, ఇటు ప్రజలకు తప్పని పడిగాపులు



వేలిముద్ర వేస్తున్న మహిళ

నేలకొండపల్లి: వర్షాల నేపథ్యంలో లబ్ధిదారులు ఇబ్బందులు పడొద్దని జూన్, జూలై, ఆగస్టు నెలలకు సంబంధించిన రేషన్‌బియ్యం ఈ నెలలోనే పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. మూడు నెలల బియ్యం కావటంతో పలుమార్లు వేలి ముద్రలు వేయటం, నూతన స్మార్ట్ పీడీఎస్ సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించాల్సి రావటంతో లబ్ధిదారులు, డీలర్లు ఇబ్బందులు పడుతున్నారు.

ఒక్కొక్కరు ఆరుసార్లు..

జిల్లాలోని 21 మండలాల్లోని 748 రేషన్ దుకాణాల్లో 4.11 లక్షల రేషన్‌కార్డులు, 11.49 మంది లబ్ధిదారులు ఉన్నారు. మూడు నెలలకు సంబంధించిన బియ్యం ఈనెల 1 నుంచి పంపిణీ ప్రారంభించారు. కాగా ఇంత పెద్దమొత్తంలో బియ్యం నిల్వలకు స్థలం లేక డీలర్లు ఇబ్బందులు పడుతున్నారు. ఇదిలా ఉండగా ఆహార భద్రత కార్డుపై ఒక వ్యక్తికి కేంద్రం ఐదు, రాష్ట్ర ప్రభుత్వం కిలో చొప్పున బియ్యం పంపిణీ చేస్తోంది. మూడు నెలలకు బియ్యం ఒకేసారి ఇస్తుండటంతో నూతన సాఫ్ట్‌వేర్ ఉపయోగిస్తున్నారు. తద్వారా ప్రతీ ఒక్కరు కేంద్ర, రాష్ట్రాల బియ్యం కోసం నెలకు రెండు సార్ల చొప్పున మూడు నెలలకు ఆరు సార్లు వేలిముద్రలు వేసి బియ్యం తీసుకోవాల్సి ఉంది. ఇదిలా ఉండగా సర్వర్ బీజీతో ముప్పు తిప్పలు పడుతున్నారు. ఈ లెక్కన ఒక్కో కార్డుకు దాదాపు 30 నిమిషాలకు పైగా సమయం పడుతుంది. బియ్యం పంపిణీ చేయటం కష్టతరంగా మారిందని రేషన్ డీలర్లు వాపోతున్నారు. నాలుగు రోజులుగా నూతన సాఫ్ట్‌వేర్‌లో సాంకేతిక సమస్యలు తరుచూ సర్వర్ మొరాయిస్తుండటంతో మరింత జాప్యం జరుగుతుంది. గంటల తరబడి జిల్లాలో రేషన్ దుకాణాల వద్ద పడిగాపులు కాస్తున్నారు.

తరుగుతో డీలర్ల ఇక్కట్లు

మండల లెవల్ స్టాక్ పాయింట్ల వద్ద నుంచి కాంటా రాకుండా నేరుగా బియ్యంను డీలర్ల దుకాణాలకు దిగుమతి చేయటంతో పెద్ద ఎత్తున తరుగు వస్తున్నాయి. అదే తరహాలో డీలర్లు కూడా తరుగు ఇస్తుండడంతో పలు చోట్ల వివాదాలు జరుగుతున్నాయి. మూడు నెలల బియ్యం కోటా సంగతి దేవుడెరుగు అన్ని కేంద్రాల వద్ద రద్దీ నెలకొంటుంది. దీని వలన డీలర్లు.. లబ్ధిదారులకు ఇబ్బంది కలుగుతుంది. కేంద్ర, రాష్ట్ర వాటాల కింద వచ్చే బియ్యం కు వేర్వేరుగా వేలిముద్ర తీసుకోవటం వలన జాప్యం ఏర్పడుతుంది. ఒక కార్డులో ఎంత బియ్యం ఉంటే అంత మొత్తానికి ఒకేసారి వేలిముద్ర వేసేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డీలర్లు కోరుతున్నారు. దీనికనుగుణంగా సాఫ్ట్‌వేర్‌ను మార్పు చేయాలని, అప్పుడే క్షేత్రస్థాయిలో ఇబ్బందులు తొలగుతాయని పలువురు పేర్కొంటున్నారు. ఈ విషయంపై సంబంధిత అధికారిని వివరణ కోరగా... సర్వర్ సమస్యలు రాకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. సజావుగా పంపిణీ జరిగేందుకు కృషి చేస్తున్నామన్నారు. అదే విధంగా రేషన్ దుకాణాలకు సరఫరా చేసే బియ్యం తరుగు రాకుండా తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు డీలర్లు కోరుతున్నారు.

గౌడ ఆత్మగౌరవ సభను జయప్రదం చేయండి



ఖమ్మంఅర్బన్: మాట్లాడుతున్న బాలసాని



నేలకొండపల్లి: కరపత్రాలు ఆవిష్కరిస్తున్న సంఘం నాయకులు

ఖమ్మంఅర్బన్: రఘునాథపాలెం మండల కేంద్రంలో ఈ నెల 9న నిర్వహించనున్న గౌడ ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ అన్నారు . శనివారం నగరంలోని మంత్రి తుమ్మల క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గౌడ కమ్యునిటీ హాల్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రఘునాథపాలెంలోని ప్రధాన రహదారి పక్కన 29 కుంటల ప్రభుత్వ భూమిని కేటాయించిందన్నారు. ఈ శంకుస్థాపన సందర్భంగా గౌడ ఆత్మగౌరవ సభ నిర్వహించనున్నామని, ముఖ్య అతిథులుగా టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మా మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొంటారన్నారు. కమ్యునిటీ హాల్ నిర్మాణంతోపాటు, పేద విద్యార్థులకు విద్యా పరంగా ఉపయోగపడేలా వసతి గృహం నిర్మాణం కూడా చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో గౌడ సంఘ ప్రతినిధులు కత్తుల నెహ్రూ, మార్కం లింగయ్యగౌడ్, బండి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నేలకొండపల్లి: ఈ నెల 9 ఖమ్మంలో జరిగే గౌడ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి అధిక సంఖ్యలో తరలిరావాలని గోపా జిల్లా అధ్యక్షుడు బొల్లికొండ శ్రీనివాస్‌గౌడ్ పిలుపునిచ్చారు. మండలంలోని నేలకొండపల్లి, సింగారెడ్డిపాలెం, బైరవునిపల్లి తదితర గ్రామాల్లో ఈ మేరకు శనివారం కరప్రతాల ప్రచారం నిర్వహించారు. ఈ సమావేశంలో నాయకులు తిరుమలరావు, కాసాని నాగేశ్వరరావు, జెగ్రిపోతుల సత్యనారాయణ, శ్రీనివాస్, పోలంపల్లి నాగేశ్వరరావు, అనంతు సత్యనారాయణ, రాంభాస్కర్, జెగ్రిపోతుల నాగమురళీకృష్ణ, బండి పుష్పలత, సురేష్, మహేష్, వెంకటేష్, మహేష్‌గౌడ్, హరితేజ, సైదులు, నాగరాజు, పాల్గొన్నారు.

ఆరోగ్యాన్ని కాపాడుకోవడమే ప్రథమ కర్తవ్యం



మాట్లాడుతున్న రాయల నాగేశ్వరరావు

ఖమ్మంమయూరిసెంటర్: మనిషి తన జీవితంలో ఆనందంగా జీవితం కొనసాగించడానికి ఆరోగ్యాన్ని కాపాడుకోవడమే ప్రథమ కర్తవ్యంగా ఉండాలని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు అన్నారు. ఈ మేరకు శనివారం మంచికంటి భవన్‌లో సీపీఎం ఖమ్మం టూ టౌన్ కమిటీ, బోడేపూడి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన బీపీ, షుగర్ మెడికల్ క్యాంపు విజయవంతమైంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నెల నెలా నిర్వహిస్తున్న ఈ మెడికల్ క్యాంపు జిల్లా ప్రజలకు బాగా ఉపయోగకరంగా ఉందని కొనియాడారు. డాక్టర్లు అళనే ప్రవీణ్‌కుమార్, యాలమూడి వినిషా, వినోద్, సి.భారవి, కొల్లి అనుదీప్, రాజేష్, రంగారావు, పిల్లలమర్రి సుబ్బారావు, సీపీఎం డివిజన్ కార్యదర్శి వై.విక్రమ్, శ్రీనివాసరావు, బోడపట్ల సుదర్శన్, శివనారాయణ, అఫ్జల్, రామారావు, వాసు, వీరభద్రం, నాగేశ్వరరావు, భద్రం ఉన్నారు.

కోలాహలంగా స్తంభాద్రి గిరి ప్రదక్షిణ



స్వామివారి విగ్రహాలతో గిరి ప్రదక్షిణ చేస్తున్న భక్తజనం

- జ్యోతి దర్శనానికి పోటెత్తిన భక్తులు



నక్షత్ర జ్యోతిని వెలిగిస్తున్న పండితులు

ఖమ్మంగాంధీచౌక్: స్తంభాద్రి నృసింహుడి గిరి ప్రదక్షిణ శనివారం వైభవంగా సాగింది. నగరంలోని శ్రీ స్తంభాద్రి లక్ష్మీనరసింహ స్వామి వారి జన్మ నక్షత్రం స్వాతి నక్షత్రం సందర్భంగా ప్రతీ నెలా గుట్ట చుట్టూ గిరిప్రదక్షిణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా సాయంత్రం పండితుల మంత్రోచ్ఛరణల నడుమ మేళతాళాలతో విగ్రహమూర్తులను సాంప్రదాయ పద్ధతుల్లో పండితులు బయటకు తీసుకొచ్చి పల్లకీ ఆసీనులను చేయించారు. స్తంభాద్రి గుట్టపై నుంచి స్వామివారుల విగ్రహమూర్తులను పల్లకిపై కిందకు తీసుకువచ్చి గుట్ట చుట్టూ ప్రదక్షిణగా ఊరేగింపు నిర్వహించారు. నృసింహనామస్మరణతో భక్తులు కీర్తనలు ఆలపించారు. భక్తమండలి, కోలాటాల బృందాలు ఈ ప్రదక్షణలో పాల్గొన్నాయి. ప్రదక్షిణ అనంతరం భక్తుల కోలాహలం నడుమ గుట్టపై ఆలయం పక్కన ప్రత్యేకంగా ఉన్న రాతి కొండపై నక్షత్ర జ్యోతి (దివ్యజ్యోతి)ని పండితులు వెలిగించారు. భక్తులు ఆ దివ్యజ్యోతి దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ కార్యనిర్వహణాధికారి కొత్తూరు జగన్మోహన్‌రావు, ఆలయ పండితులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



నగదు అందజేస్తున్న దయాకర్‌రెడ్డి

ఖమ్మంరూరల్: ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్‌రెడ్డి అన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని బారుగూడెం, గొల్లగూడెం, ఏదులాపురం, వరంగల్ క్రాస్‌రోడ్, మద్దులపల్లి, జలగంనగర్, నాయుడుపేట, రాజీవ్‌గృహకల్ప, రెడ్డిపల్లి, ముత్తగూడెంలలో ఇటీవల మృతిచెందిన 26 మంది మృతుల కుటుంబాలను శనివారం దయాకర్ రెడ్డి పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పీఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ తరుపున ఒక్కో కుటుంబానికి రూ.10వేలు చొప్పున ఆర్థిక సాయం అందించారు. శ్రీనివాసరెడ్డి మంత్రిగా ఒకవైపు ప్రభుత్వం తరఫున సంక్షేమ కార్యక్రమాలు అందిస్తూనే ఇంకోవైపు తన ట్రస్ట్ ద్వారా బాధిత కుటుంబాలకు ఆర్థిక తోడ్పాటు అందిస్తున్నారన్నారు.

సదుపాయాలు కల్పించకపోతే ఉద్యమిస్తాం



మాట్లాడుతున్న శ్రీనునాయక్

కామేపల్లి: గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించకుండా, ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే ఉద్యమిస్తామని బీజేపీ నాయకులు భూక్యా శ్రీనునాయక్, భాగం రంగారావు, పోలూరి రామచంద్రయ్య హెచ్చరించారు. శనివారం కామేపల్లిలో జరిగిన పార్టీ మండల కమిటీ సమావేశం మండల అధ్యక్షుడు జర్పుల రామారావు అధ్యక్షతన నిర్వహించారు. ఆపరేషన్ సిందూర్‌తో దేశవ్యాప్తంగా మోదీ ప్రభుత్వంపై హర్షాతిరేఖలు వస్తున్నాయన్నారు. గ్రామాల్లో సమస్యలు ఎక్కడికక్కడ పరిష్కారం కాకుండా ఉన్నాయ న్నారు. నాయకులు కృష్ణనాయక్, నాగరాజు, కోటేశ్వరరావు, వెంకటేష్, రాజేష్, భద్రయ్య, వెంకటయ్య

మంత్రివర్గంలో చోటు కల్పించాలి

ఖమ్మం మామిళ్లగూడెం: తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో ముస్లిం, లంబాడీలకు చోటు కల్పించాలని తెలంగాణ స్టేట్ కో ఆర్డినేటర్, పబ్లిక్ ఫర్ సోషల్ జస్టిస్, షేక్ అబ్దుల్ రహిమాన్ శనివారం ఒక ప్రకటనలో ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ మేరకు రాష్ట్రంలో గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని సామాజిక వర్గాల ప్రజలు మూకుమ్మడిగా కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి గెలిపించారని, ఫలితంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వం ఏర్పాటు సంతోషకరమన్నారు. ఇప్పటికైనా రాష్ట్రంలో అన్ని సామాజిక వర్గాల ప్రజల శ్రేయస్సు కోరుతూ జరగబోయే క్యాబినెట్ విస్తరణలో ముస్లిం, లంబాడీ సామాజిక వర్గాలకు మంత్రి పదవులు ఇవ్వాలని కోరారు.

చదువుతోనే ఉద్యోగాలు, గుర్తింపు



ఉదయ్‌కుమార్‌రెడ్డిని సన్మానిస్తున్న సీపీ సునీల్‌దత్

నేలకొండపల్లి: చదువు ప్రాధాన్యతను అందరూ గుర్తించాలని ఖమ్మం పోలీసు కమిషనర్ సునీల్‌దత్ సూచించారు. చదువుతో ఉద్యోగం లభించడమే కాక సమాజంలో గుర్తింపు ఉంటుందని తెలిపారు. మెదక్ ఎస్పీగా ఉద్యోగ విరమణ చేశాక దేవరపల్లి ఉదయ్‌కుమార్‌రెడ్డి స్వగ్రామమైన నేలకొండపల్లి మండలం రామచంద్రాపురానికి శనివారం తొలిసారిగా వచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సన్మాన సభలో సీపీ ముఖ్యఅతిథిగా మాట్లాడారు. విధినిర్వహణలో మంచి అధికారిగా గుర్తింపు సాధించారని కొనియాడారు. రిటైర్డ్ ఉద్యోగులకు సమాజంపై అవగాహన ఉంటుందని తెలిపారు. రామచంద్రాపురంలో పెద్దసంఖ్యలో ఉద్యోగులు ఉండడంతో చదువుకు ఇస్తున్న ప్రాధాన్యత అర్థమవుతోందని చెప్పారు. అనంతరం ఉదయ్‌కుమార్ రెడ్డితో పాటు గ్రామంలో ఉద్యోగ విరమణ పొందిన 36మందిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్యాంప్రసాద్, శివసామిరెడ్డి, లక్ష్మయ్య, ఎల్.వెంకట్రామిరెడ్డి, లంకెల మస్తాన్‌రెడ్డి, పల్లెబోయిన లక్ష్మినారాయణ, పల్లెబోయిన నాగేశ్వరరావు, జడ వెంకటేశ్వర్లు, బైరం సుందర్ తదితరులు పాల్గొన్నారు.

తొందరపడి విత్తనాలు నాటి నష్టపోవద్దు



రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏఓ

రఘునాథపాలెం: రైతులు తొందరపడి విత్తనాలు నాటి నష్టపోవద్దని, వర్షాలు అనుకూలంగా పడి భూమిలో వేడి తగ్గిన తర్వాతే విత్తనాలు నాటాలని ఏఓ ఉమామహేశ్వరరెడ్డి రైతులకు సూచించారు. ఈ మేరకు శనివారం మండలంలోని రఘునాథపాలెం, చింతగుర్తి గ్రామాల్లో విత్తనం నాటడం తదితర అంశాలపై పొలాల్లో రైతులను కలిసి అవగాహన కల్పించారు. రైతులు బోదె పూర్తిగా నానిన అనంతరం పదునులో విత్తనం వేస్తే మొలక శాతం మెరుగ్గా ఉండి పంట ఏపుగా పెరిగే అవకాశముందన్నారు. బోదెలు–సాళ్ల పద్ధతిలో సాగు చేయడం ద్వారా మంచి దిగుబడి సాధించవచ్చని తెలిపారు. బోదెకు బోదెకు 3 నుంచి 3.5 అడుగులు, సాళ్లలో మొక్కకు మొక్కకు 1 నుండి 1.5 అడుగుల దూరం పాటించాలని సూచించారు. బిల్లు లేకుండా అధిక దిగుబడి ఆశ చూపుతూ విక్రయించే విత్తనాలను రైతులు కొనుగోలు చేయొద్దన్నారు.

కొనసాగుతున్న బడిబాట..



ఖమ్మం సహకారనగర్: నగరంలోని ఎన్నెస్పీ పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయులు



ఖమ్మంఅర్బన్: కైకొండాయిగూడెంలో..

ఖమ్మం సహకారనగర్: రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమం రెండవ రోజైన శనివారం కూడా జరిగినట్లు డీఈఓ సామినేని సత్యనారాయణ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న సౌకర్యాలు, పది ఫలితాలు, ఉచిత పాఠ్య పుస్తకాలు, యూనిఫాం తదితర అంశాలపై అవగాహన కల్పిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ చైర్మన్లు, ఉపాధ్యాయులు పాల్గొంటున్నారు.

ఖమ్మంఅర్బన్: నగరంలోని 1వ డివిజన్ కైకొండాయిగూడెంలో బడిబాట కార్యాక్రమం నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం డి.శ్రీదేవి, ఉపాధ్యాయులు గ్రామంలో ఇంటింటికి వెళ్లి అవగాహన ప్రచారం నిర్వహించారు. కరపత్రాలతో తల్లిదండ్రులకు వివరాలు అందజేస్తూ, వారి పిల్లలను పాఠశాలల్లో చేర్పించాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొని పాఠశాల నిర్వహణను అభినందించారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి



సత్యనారాయణను సత్కరిస్తున్న నాయకులు

ఖమ్మం మామిళ్లగూడెం: పార్టీ బలోపేతానికి కృషి చేయాలని బీజేపీ నాయకులు దొంగల సత్యనారాయణ కోరారు. శనివారం బీజేపీ ఖమ్మం రెండవ పట్టణ అధ్యక్షుడు ధనియాకుల వెంకటనారాయణ యాదవ్ అధ్యక్షతన ఖమ్మం టూటౌన్ మండల కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... పార్టీ అభివృద్ధి దిశగా, కార్పొరేషన్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కృషిచేయాలని కోరారు. అనంతరం ఆయన్ని ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో మందడపు సుబ్బారావు, అల్లిక అంజయ్య, కృష్ణచారి, రుద్రగాని మాధవ్, అప్పారావు, రామారావు, మధు, యుగంధర్, శ్రీనివాసరెడ్డి, నాగేందర్, రవీందర్, మహేంద్ర సింగ్, వెంకట్, వీరభద్రం, శ్రీలత, రజిని రెడ్డి, ఉపేంద్రమ్మ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

త్యాగానికి ప్రతీక బక్రీద్..



గొల్లగూడెం ఈద్గాలో నమాజ్ చేస్తున్న ముస్లింలు



త్యాగానికి ప్రతీక బక్రీద్ అని పలువురు ముస్లిం మతపెద్దలు అన్నారు. బక్రీద్‌ను ముస్లింలు శనివారం అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ముస్లింలు ఉదయాన్నే ఈద్గాలు, మసీదులకు చేరుకుని నమాజ్ చేశారు. మతగురువులు పండుగ విశిష్టతను వివరించగా.. ఒకరినొకరు ఆలింగనం చేసుకుని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం బంధువులకు మాంసం పంపిణీ చేశారు. పేదలకు నగదు, దుస్తులు పంపిణీ చేశారు. ఈ మేరకు కేఎంసీ పరిధిలోని గొల్లగూడెం ఈద్గా పరిసర ప్రాంతంలో టౌన్ ఏసీపీ రమణమూర్తి, అర్బన్ సీఐ భాను ప్రకాశ్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

– సాక్షి నెట్‌వర్క్



తిరుమలాయపాలెం: బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుతున్న ఎస్సై కూచిపూడి జగదీష్



కామేపల్లిలో..